
@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || బుధవారం 03, ఏప్రిల్ 2024 || పేజిలు: 04




# మీడియా ముసుగులో జర్నలిస్ట్ వేధింపులు

- మానసికంగా హింసిస్తున్నాడని మెడికల్ కళాశాల విద్యార్థుల ఫిర్యాదు
- ఆరోపణలు ఎదుర్కొంటున్న జర్నలిస్టుతో ఫోన్‌లో మాట్లాడిన ఎస్సై..
- పోలీసు స్టేషన్ కు పిలవకుండానే ఫిర్యాదుదారులపై ఎస్సై ఒత్తిళ్లు
- వివాదాస్పదంగా మారిన రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి తీరు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

జర్నలిస్టు ముసుగులో వనపర్తి మెడికల్ కళాశాల విద్యార్థులను మానసికంగా హింసిస్తున్న ఓ జర్నలిస్టుపై కళాశాల విద్యార్థులు మంగళవారం సాయంత్రం వనపర్తి రూరల్ పోలీస్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. వనపర్తి జిల్లాలో జర్నలిస్టు నేతగా కొనసాగుతూ ఏ ప్రభుత్వం ఉంటే ఆ ప్రభుత్వ ప్రజాప్రతినిధులతో ఏ ఎండకు ఆ గొడుగు పడుతూ కాంట్రాక్టు పనులు చేసుకుంటూ తోటి జర్నలిస్టులను వేధించడం ఆయనకు పరిపాటే.. ఇదే క్రమంలో గత ప్రభుత్వ హయాంలో నూతనంగా ఏర్పడిన కళాశాల విద్యార్థులకు భోజనం పెట్టే మెస్ నిర్వహణను ఆయన దక్కించుకున్నారు. ఇందులో భాగంగానే కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులు ఫ్రెండ్లీగా కలిసి ఉండే ఫోటో, వీడియోలను రహస్యంగా తీసి వారి తల్లిదండ్రులకు పంపిస్తానని బెదిరిస్తుండడంతో వారు ఆందోళనకు గురై కళాశాల ప్రిన్సిపల్ కు ఫిర్యాదు చేశారు. దాంతోపాటు మిగతా 2లో..



# పాలకుర్తిలో బీఆర్ఎస్ ఖాళీ?



## ఊపందుకున్న కాంగ్రెస్‌లో చేరికలు

## అయోమయంలో బీఆర్ఎస్ అధిష్టానం..

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 02:

పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోని పాలకుర్తి, దేవరుప్పల, కొడకండ్ల పెద్దవంగర, రాయపర్తి, తొర్రూర్ మండలాల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ హోదాల్లో ఉన్న చైర్మన్‌లు వైస్ చైర్మన్‌లు గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు ఉపాధ్యక్ష అనుచరా బృందాలు మంగళవారం బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు హైదరాబాదులోని గాంధీ భవన్‌కు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 1000 మంది కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

అనంతరం ఎమ్మెల్యే మిగతా 2లో..



# కంటోన్మెంట్‌లో అధిక జనాభా మాదిగలే..

## నిలిచి గెలుస్తా: పిడమర్తి రవి

- కాంగ్రెస్సే మాదిగలకు న్యాయం చేయాలి
- ఏప్రిల్ 14న నిర్వహించే 'బ్లూ షర్ట్స్-బ్లూ మార్చ్'కి కమిటీ నియామకం

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:

తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద కులమైన మాదిగ సామాజిక వర్గానికి న్యాయం చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకోవాలని, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద సామాజిక వర్గమైన మాదిగలకు అధికార కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎంపీ టికెట్ ఇవ్వకపోవడం చాలా దురదృష్టకరమని, ఈ విధంగా మాదిగల నాయకత్వాన్ని బలపరచని కాంగ్రెస్ పార్టీ నుండి మాదిగ సమాజం దూరమయ్యే అవకాశం ఉందని, మాదిగ సమాజం మొత్తం కాంగ్రెస్ పార్టీ వెంటే ఉండాలంటే మాదిగలకు ప్రభుత్వంలో, పార్టీలో సముచిత స్థానం కల్పించాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ అధిష్టానంపై ఎంతైనా మిగతా 2లో..



# సీనియర్ నటుడు విశ్వేశ్వరరావు కన్నుమూత



నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్2:

టాలీవుడ్ సీనియర్ నటుడు విశ్వేశ్వరరావు (62) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. మంగళవారం తెల్లవారుజామున తుదిశ్వాస మిగతా 2లో..

# కేసీఆర్ అన్న కుమారుడు కన్నారావు అరెస్ట్



నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్,-ఏప్రిల్2:

అవినీతి, అక్రమాల కేసులు కల్వకుంట్ల కుటుంబంలో అరెస్టులకు దారితీస్తున్నాయి. ఇటీవల ఎమ్మెల్సీ కవిత లిక్కర కేసులు అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరొకరు అరెస్ట్ అయ్యారు. మాజీ సీఎం కేసీఆర్ సోదరుడి కుమారుడు కల్వకుంట్ల మిగతా 2లో..



## కేసీఆర్‌కు కరువు ఎప్పుడొస్తుందో తెలీదా?

- పదేళ్ల తరవాత రైతులు గుర్తుకువచ్చారా..
- చనిపోయిన రైతుల వివరాలు తెలియచేస్తే పరిహారం చెల్లిస్తాం
- సిఎం రేవంత్ రెడ్డి

వివరాలు 02లో..



## కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయిన రైతులు

వివరాలు 02లో..



# హరీశ్‌రావుకు నిరసన సెగ

- గజ్వేల్‌లో హరీష్‌ను నిలదీసిన జనం
- డబుల్ ఇళ్లు ఎందుకు ఇవ్వలేదని నిరసన

నేటి ఫోకస్ న్యూస్, సిద్దిపేట-ఏప్రిల్2:

అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి తర్వాత బీఆర్ఎస్ నేతలపై ప్రజలకు తీవ్ర వ్యతిరేకత పెరుగుతోంది. లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేయాలంటేనే కొన్ని చోట్ల బీఆర్ఎస్ నేతలు వెనకడుగు వేస్తున్నారంటే అర్థం చేసుకోవచ్చు బీఆర్ఎస్ పై ఎంత వ్యతిరేకత కనిపిస్తోంది. ఇప్పటికే అభ్యర్థులను మిగతా 2లో..



## లోక్‌సభలో బీఆర్ఎస్‌తోనే మా పోటీ

- వరంగల్‌లో బీజేపీకి అడ్రస్ లేదు
- అందరినీ కలుపుకుని వెళతాను
- లోక్‌సభ అభ్యర్థి కడియం కావ్య

2



# లోక్‌సభలో బీఆర్ఎస్‌తోనే మా పోటీ

**నేటి ఫోకస్ న్యూస్, వరంగల్-ఏప్రిల్2:**

లోక్‌సభ ఎన్నికల్లో తమకు బీఆర్ఎస్‌తోనే పోటీ అని, లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ పోటీలోనే లేదని, బీఆర్ఎస్ ఆరోపణలను పట్టించుకోమని వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ.. తనకు ఎంపీ టికెట్ రావడంపై కాంగ్రెస్‌లో ఎలాంటి అసంతృప్తి లేదని.. ఎన్నికల్లో అందరినీ కలుపుకుని వెళ్తామని స్పష్టం చేశారు. మహిళల ఆరోగ్యం, విద్యపై దృష్టి పెడతామని, వరంగల్ సమస్యలపై పోరాడతామని కావ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్యను వరంగల్ అభ్యర్థిగా నిర్ణయించింది. సోమవారం జరిగిన కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో ఆమె పేరును ఖరారు చేశారు. మొత్తం నాలుగు స్థానాలకు అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉండగా.. కేవలం వరంగల్‌కు మాత్రమే ఖరారు చేసి మరో 3 స్థానాలను పెండింగ్‌లో పెట్టారు. కడియం కావ్య తొలుత వరంగల్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎంపిక కాగా, ప్రస్తుతం రాజకీయ పరిస్థితులు ఆ పార్టీకి ప్రతికూలంగా మారడంతో పోటీ నుంచి విరమించుకుని తండ్రితోపాటు కాంగ్రెస్‌లో చేరారు. కాగా.. కరీంనగర్, ఖమ్మం, హైదరాబాద్ స్థానాల విషయంలో ఇంకా సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. ఖమ్మం నుంచి రెడ్డి వర్గానికి చెందిన నేతను ఎంపిక చేస్తే.. కరీంనగర్ నుంచి బీసీ వర్గానికి చెందిన నేతను బరిలోకి దించే అవకాశాలున్నాయి. అయితే కరీంనగర్ నుంచి ఇప్పటి వరకూ చర్చకు వచ్చిన బీసీ, రెడ్డి, వెలమ సామాజికవర్గాల నేతల పేర్లను సీఈసీ భేటీలో నేతలు తిరస్కరించినట్లు సమాచారం. దీంతో ఆ స్థానానికి బీసీ అభ్యర్థిని ఎంపిక చేసి గెలిపించే బాధ్యతను మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అప్పజెప్పాలని నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. కరీంనగర్‌కు బీసీ అభ్యర్థి ఖరారైతే.. ఖమ్మం నుంచి రెడ్డి సామాజికవర్గం నేతను అభ్యర్థిగా ఖరారు చేయడం ఖాయమని తెలుస్తోంది.

## కెసిఆర్ అన్న కుమారుడు కన్నారావు అరెస్ట్

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్2:** అవినీతి, అక్రమాల కేసులు కల్వకుంట్ల కుటుంబంలో అరెస్టులకు దారితీస్తున్నాయి. ఇటీవల ఎమ్మెల్సీ కవిత లిక్కర కేసులు అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరొకరు అరెస్ట్ అయ్యారు. మాజీ సీఎం కేసీఆర్ సోదరుడి కుమారుడు కల్వకుంట్ల తేజేశ్వర్ రావు అలియాస్ కన్న రావును ఆదిభట్ల పోలీసులు అరెస్ట్ చేశారు. రిమాండ్ చేయనున్నారు.మన్నెగూడలో 2 ఎకరాల భూమి కబ్జాకు కన్నారావు అండ్ గ్యాంగ్ యత్నించింది. కన్నారావుతో పాటు 38 మందిపై కేసులు నమోదయ్యారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం మన్నెగూడ పరిధి సర్వే నంబర్ 32లో ఉన్న 2.15ఎకరాలకు సంబంధించిన భూవివా దంపై ఓఎస్ఆర్ ప్రాజెక్ట్స్ డైరక్టర్ శ్రీనివాస్ ఈ నెల 3న ఆదిభట్ల పోలీసు లకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కల్వకుంట్ల కన్నారావు సహా 38మందిపై పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కన్నారావు ప్రధాన అనుచరుడు డేనియల్ సహా 8మందిని ఇప్పటిదాకా రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో జక్కిడి సురేందర్‌రెడ్డి, జక్కిడి హరినాథ్, కల్వకుంట్ల తేజేశ్వర్‌రావు అలియాస్ కన్నారావు, శివ, డేనియెల్ ప్రధాన నిందితులుగా ఉన్నారు. వీళ్లలో నలుగురిని ఇప్పటికే రిమాండ్ చేశారు. అయితే, తనపై ఆదిభట్ల పోలీసుస్టేషన్‌లో నమోదైన కేసును కొట్టి వేసేలా ఆదేశాలివ్వాలని కోరుతూ కన్నారావు ఇటీవల హైకోర్టును ఆశ్ర యించారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు ఆ పిటిషన్‌ను కొట్టేసింది. ఆ సమయంలో కన్నారావు పరారీలో ఉన్నారు. పోలీసుల అదుపులో ఉన్న దేని యల్ ఇచ్చిన సమాచారం ప్రకారం కన్నారావు సింగపూర్ పారిపోయినట్టు పోలీసులు గుర్తించారు. దీంతో కల్వకుంట్ల కన్నారావును పట్టుకునేందుకు అప్పటి నుంచి ప్రత్యేక పోలీసు బృందాలు గాలిస్తున్నాయి. ఎట్టకేలకు ఆయనను పోలీసులు అరెస్ట్ చేశారు.

## సీనియర్ నటుడు విశ్వేశ్వరరావు కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి..)

విడిచారు. ఆయన పార్థివ దేహాన్ని చెన్నై సమీపంలోని సిరుశేరులోని నివాసంలో ప్రజల సందర్శనార్థం ఉంచారు. బుధవారం నాడు ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నారు. విశ్వేశ్వరరావు మరణవార్తతో ఇండస్ట్రీ దిగ్భ్రాంతికి గురైంది. కాకినాడలో జన్మించిన విశ్వేశ్వరరావు బాల నటుడిగా కెరీర్ ప్రారంభించారు. తెలుగు, తమిళ చిత్రాల్లో హాస్యనటుడిగా గుర్తింపు పొందారు. ఆయన కెరీర్‌లో దాదాపు 350కి పైగా చిత్రాల్లో నటించారు. బాలనటుడిగానే 150 చిత్రాల్లో నటించడం విశేషం. సీనియర్ ఎన్టీఆర్, ఎంజీఆర్, చిరంజీవి, రజినీకాంత్, నాగార్జున, పవన్ కళ్యాణ్ ఇలా ఎంతో మంది స్టార్ హీరోలతో ఆయన నటించారు. ఆమె కథ, ముఠా మేస్త్రీ, బిగ్ బాస్, ప్రెసిడెంట్ గారి పెళ్లాం, ఆయనకు ఇద్దరు, అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి, మెకానిక్ అల్లుడు, శివపుత్రుడు, శివాజీ వంటి చిత్రాలతో ఆయన గుర్తింపు పొందారు. నటుడిగానే కాకుండా దర్శకుడిగా, నిర్మాతగానూ ఆయన వ్యవహరించారు. విశ్వేశ్వరరావు ఓ యూట్యూబ్ ఛానల్‌ను కూడా రన్ చేస్తున్నారు. విస్సు టాకీష్ పేరుతో నడిపిస్తున్న ఆ యూట్యూబ్ ఛానల్‌లో సినిమాలకు సంబంధించిన పలు విషయాలను ఆయన పంచుకున్నారు. ముగ్గురు ముఖ్యమంత్రులు ఎన్టీఆర్, ఎంజీఆర్, జయలలితతో తాను పనిచేశానని.. ఇది తనకెంతో గర్వకారణమని చెప్పుకునేవారు.

## హరీశ్‌రావుకు నిరసన సెగ

(మొదటి పేజీ తరువాయి..)

ప్రకటించాక చేవెళ్ల నుంచి రంజిత్ రెడ్డి, వరంగల్ నుంచి కడియం కావ్య తప్పుకుని కాంగ్రెస్ లో చేరిన సంగతి తెలిసిందే. తజాగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో మాజీ మంత్రి హరీశ్ రావుకు, మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట రామి రెడ్డికి నిరసన సెగ తగిలింది. ఇవాళ ఉదయం గజ్వేల్ లో బీఆర్ఎస్ పార్లమెంటరీ సన్నాహక సమావేశంలో హరీష్ రావు ,మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. మీటింగ్ పూర్తయ్యాక బయటకు వస్తుండగా .. గజ్వేల్ లో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లు ఇంతవరకు ఇవ్వలేదని హరీష్ రావును , ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని గేటు బయట అడ్డుకున్నారు లబ్దిదారులు. గజ్వేల్ ఆర్డీఓ అధికారితో మాట్లాడి డబుల్ బెడ్ రూంలు ఇప్పిస్తానని లబ్దిదారులకు హామీ ఇచ్చారు హరీశ్ రావు. మెదక్ ఎంపీగా బీఆర్ఎస్ నుంచి వెంకట రామిరెడ్డి, బీజేపీ నుంచి రఘునందన్ రావు, కాంగ్రెస్ నుంచి నీలం మధు పోటీచేస్తున్నారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యం..

### - పశ్చిమ ఎమ్మెల్యే నాయినీ..

**నేటి ఫోకస్ న్యూస్, వరంగల్-ఏప్రిల్2:**

నాపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తాను శాయసక్తుల కృషి చేస్తున్నట్లు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజక వర్గం ఐదవ డివిజన్ లోని దాసరి వాడ ప్రాంతంలో డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ గత బిఆర్ఎస్ ప్రభు త్వం మాదిరిగా మాటలు చెప్పడం కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నదని తెలిపారు. నియోజకవర్గ సమస్యలను త్వరితగతిన తీర్చేందుకు కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# పాలకుర్తిలో బీఆర్ఎస్ ఖాళీ

(మొదటి పేజీ తరువాయి..)

యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ..డోర్లు తెరుస్తాం పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని ఖాళీ చేస్తాం. ఊరూరా చేరికలు కాంగ్రెస్ కండువాలు కప్పి పండుగ చేస్తాం అని అన్నారు.. అంతేకాకుండా మేము ఎవరిపై ఒత్తిడి చేయకుండానే వారే స్వచ్ఛందంగా పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని అన్నారు. పాత వాళ్ళు ఎవరూ నిరుత్సాహ పడవద్దని మీరు పడిన కష్టం మాకు తెలుసని నీ వెంటే మేముంటామని అన్నారు. రాబోయే ఎంపీ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించిన ఎంపీ అభ్యర్థిని లక్ష మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమాడ్ల నరేందర్ రెడ్డి కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమ రాజశేఖర్, కాకిరాల హరిప్రసాద్,ముద్దం విక్రమ్ రెడ్డి, ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.









# మీడియా ముసుగులో జర్నలిస్టు వేధింపులు

(మొదటి పేజీ తరువాయి..)

ఎమ్మెల్యే మేఘారెడ్డికి ఫిర్యాదు అందడంతో విచారణ చేసి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు విచారణ చేయగా ఆయన ఆకృత్యాలను విద్యార్థులు అధికారుల ముందు ఏ కరువు పెట్టారు. జర్నలిస్టు వేధింపుల వల్ల విద్యార్థులు తీవ్ర మానసిక ఆవేదనకు గురవుతున్నారని అధికారులు నివేదిక సమర్పించడంతో భోజనం మెస్ ను వారం రోజుల క్రితం రద్దుచేసి నూతన ఏజెన్సీ వారికి ఇచ్చారు. విద్యార్థుల ఫిర్యాదు వల్లనే తన మెస్ రద్దయిందని భావించిన సదరు జర్నలిస్టు ఫ్రెండ్లీగా ఉన్న విద్యార్థుల వీడియోలు వారి తల్లిదండ్రులకు పంపిస్తానని బెదిరించడంతో ఆయన ఆగడాలను భరించలేక మంగళవారం వంద మంది విద్యార్థులు రూరల్ పోలీసు స్టేషన్ కు చేరుకొని సదరు జర్నలిస్టుపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. సదరు జర్నలిస్టు వల్ల తమకు ప్రాణహాని ఉందని విద్యార్థులు ఎస్సై ముంగిట కన్నీటి పర్యంతమయ్యారు. ఇదే కార్యక్రమంలో ఫిర్యాదుదారుల ముంగిట ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఎస్సై కి ఫోన్ చేసి ఇష్యూ పెద్దది కాకుండా చూడాలని బ్రతిమిలాడడంతో ఎస్ఐ జలంధర్ రెడ్డి ఫిర్యాదుదారులనే రాజీ పడాలని ఇంకొక్కసారి ఏమైనా జరిగితే తాను అండగా ఉంటానని రాజీ చేసే ప్రయత్నాలు తీవ్రతరం చేయడంతో మెడికల్ కళాశాల విద్యార్థులు ఆందోళనకు లోనయ్యారు. మెడికల్ విద్యార్థులమైన తాము ఫిర్యాదు చేస్తే కనీసం పిలిపించకుండా ఎస్సై ఫోన్ లోనే మాట్లాడి మమ్మల్ని రాజీ పడాలని కోరడంలో ఆంతర్యమేంటని మెడికల్ కళాశాల విద్యార్థులు ఆ జర్నలిస్టు లీలలను ఏ కరువు పెట్టారు. అదే సమయంలో కొందరు జర్నలిస్టులు పోలీసు స్టేషన్లోని ఎస్సై కుర్చీ ముందు కూర్చున్నప్పటికీ వారు ఉన్నారన్న స్పృహ లేకుండా ఇష్యూను మీడియాకు లీక్ చేయొద్దని కళాశాల విద్యార్థులకు చెప్పడంతో అక్కడ ఉన్న మీడియా సిబ్బంది అవాక్కయ్యారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ చదువుకొనే విద్యార్థులకు మానసిక బాధలు ఏర్పడి ఏకంగా 100 మంది విద్యార్థులం పోలీసు స్టేషన్ కు వస్తే తమకు న్యాయం చేయకుండా జర్నలిస్టు వైపు నిలబడడం సమంజసం కాదని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. 100 మంది విద్యార్థులం పోలీసు స్టేషన్ కు వెళ్తే ఇంతమంది ఎందుకు వచ్చారని బాగా ఆలోచించుకొని రేపు వచ్చి ఫిర్యాదు చేస్తే విచారణ చేసి చర్యలు తీసుకుంటానని చెప్పడంలో అంతర్యం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. తమకు ఎస్సై న్యాయం చేయకపోతే ఎస్సై తో పాటు ఆ జర్నలిస్టుపై మెడికల్ కళాశాల తరపున ఎస్పీకి ఫిర్యాదు చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ ఏ స్థాయి వ్యక్తినైనా ఫిర్యాదు చేస్తే స్టేషన్ కు ఫిర్యాదుదారుల ముందు పిలిచి విచారించే కనీస ధర్మానికి ఎస్సై తిలోదకాలు ఇచ్చాడని పలువురు మెడికల్ కళాశాల విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే సదరు జర్నలిస్టు ఎన్నడూ ఏ పత్రికలో కూడా పెద్దగా పని చేసింది లేదు. అవినీతి ఇతర కదిలించే వార్తలు రాసిన పాపాన పోలేదు. ఎంతసేపు యూనియన్ నేతగా చలామణి అయ్యేందుకు ఎదుటి జర్నలిస్టులు ఎదగకుండా వారిని అణగదొక్కే పనిలోనే ఉండడం ఆయన నైజం.

# కంటోన్మెంట్‌లో అధిక జనాభా మాదిగలే..

(మొదటి పేజీ తరువాయి..)

ఉందని అన్నారు.

**కాంగ్రెస్ కంటోన్మెంట్ అభ్యర్థిని నేనే..**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ టికెట్ కాంగ్రెస్ పార్టీ తనకే కేటాయిస్తుందానీ, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఉప ఎన్నికల్లో కంటోన్మెంట్ నియోజకవర్గ నుంచి నేనే గెలుస్తానని ఇంతకుముందు కంటోన్మెంట్ ప్రాంతంలో పనిచేసిన అనుభవం నాకు ఉంది కావున, కంటోన్మెంట్ టికెట్ నాకే కాంగ్రెస్ పార్టీ కేటాయిస్తుందని పూర్తి నమ్మకం ఉందని అన్నారు.

**ఏప్రిల్ 14న 'బ్లూ షర్ట్స్-బ్లూ మార్చ్'కి కమిటీ నియామకం...**

భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిపే బ్లూ షర్ట్స్ బ్లూ మార్చ్ కార్యక్రమానికి కార్యనిర్వాహక కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఏప్రిల్ 14న బషీర్బాగులోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి ట్యాంక్ బండ్ 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించే ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి హాజరవుతారని అన్నారు. బ్లూ షర్ట్స్ బ్లూ మార్చి కన్వీనర్ గా అంబేద్కర్ సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రాపోలు రాములు, మహిళా కన్వీనర్ గా కోటగిరి



ఉషారాణి, కమిటీ సమన్వయకర్తలుగా తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డ యాదయ్య మాదిగ, మా మహా ఎంఆర్పిఎస్ నుండి ముత్యపాగా నర్సింగ్ రావు మాదిగ, ముస్లిం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రహీం, బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనాథ్, మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి జోగారావు, బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, తెలంగాణ దళిత దండు ఉపాధ్యక్షులు మొగులయ్య, రవి కిరణ్, నక్క మహేష్, దేవరకొండ నరేష్, జోగు గణేష్, మీసాల మహేష్, గద్దల రమేష్, ఇతరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు కరువు ఎప్పుడొస్తుందో తెలీదా?

**నేటి ఫోకస్ న్యూస్, రంగారెడ్డి-ఏప్రిల్2:**

వేలాది పుస్తకాలు చదివిన పెద్దమనిషి కెసిఆర్‌కు కరువు ఎలా వస్తుందో పుస్తకాల్లో చదవలేదా అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అయితే కరువు పేరుతో రైతుల వద్దకు వెళ్లడం ఆహ్వానించదగ్గ విషయమని అన్నారు. పదేళ్ల తరువాత కేసీఆర్‌కు రైతులు గుర్తుకు వచ్చారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ కరువు తెచ్చిందంటున్నారని, కరువు ఎలా వస్తుందో తెలియదా అని అన్నారు. అధికారం కోల్పోయిన ఫ్రస్టేషన్‌లో కేసీఆర్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ పరిస్థితి చూసి సానుభూతి తెలియజేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ తెచ్చిన కరువు అని కేసీఆర్ అంటున్నారని.. వర్షాలు ఎప్పుడు పడ్డాయో చెప్పాలన్నారు. వేల పుస్తకాలు చదివిన కేసీఆర్ కు కరువు ఎప్పుడు వస్తుందో తెలియదా అని సీఎం ప్రశ్నించారు. తుక్కుగూడలో ఈనెల 6వ తేదీన ఏఐసీసీ భారీ బహిరంగ సభకు లాన్ చేసిందని.. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ హాజరుకానున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం నాడు తుక్కుగూడ సభా ప్రాంగణాన్ని సీఎం రేవంత్‌రెడ్డితో పాటు చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి, మంత్రులు పరిశీలించారు. సభ ఏర్పాట్లు, ఇతర అంశాలపై నిర్వాహకులకు సీఎం రేవంత్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ... కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడిగా వందశాతం పనిచేయాలని, ఆయన చేసిన సూచనలను ప్రభుత్వం స్వీకరిస్తుందని తెలిపారు. 200 మంది రైతులు చనిపోయారని కేసీఆర్ అంటున్నారని.. నిజంగా చనిపోతే వివరాలు ఇస్తే నష్టపరిహార ఇచ్చి రైతులను అదుకుంటామని రేవంత్ ప్రకటించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ విధ్వంసానికి గురైందని ఆరోపించారు. కాంగ్రెస్ కు తెలంగాణ ప్రత్యేక స్థానం ఉందని సీఎం రేవంత్ అన్నారు. తుక్కుగూడ జన జాతర సభకు ఖర్గే, రాహుల్, ప్రియాంక, ముఖ్య నేతలంతా వస్తున్నారని చెప్పారు. ఈ సభలో జాతీయ ఎన్నికల మేనిఫెస్టో రిలీజ్ చేస్తామని తెలిపారు. అదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు అందరూ హాజరై సభను విజయవంతం చేయాలని సీఎం కోరారు. గతంలో ఆరు గ్యారంటీలను తుక్కగూడ సభలోనే ఇచ్చామని.. అందులో 5 గ్యారెంటీలను అమలు చేశామన్నారు. తెలంగాణ నుంచి నేషనల్ మేనిఫెస్టో రిలీజ్ చేయడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్‌కు తెలంగాణ కంచుకోట అని నిరూపిస్తామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే... రాష్ట్రానికి జరిగే మేలును ఈ సభ ద్వారా తెలియజేస్తామని చెప్పారు. ఈ సభలో మహిళలకు ప్రత్యేక సీట్లు ఏర్పాటు చేస్తామన్నారు. సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీలను తెలంగాణలో ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో.. ఎన్నికల కోడ్ రావడంతో పథకాలకు కొంత అంతరాయం కలిగిందని చెప్పారు. ఎన్నికల తర్వాత మిగతా హామీలను అమలు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పదేళ్ల తర్వాత అయినా మాజీ సీఎం కేసీఆర్ 'పొలం బాట' పట్టడం సంతోషమని చెప్పారు. బీఆర్ఎస్ అధికారం కోల్పోయినందుకు, కవిత జైలుకు పోయినందుకు కేసీఆర్‌ను చూస్తుంటే జాలి కలుగుతుందని అన్నారు. ఆయనకు ఏ సీజన్ ఎప్పుడు వస్తుందో తెలియదా అని ప్రశ్నించారు.

## కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయిన రైతులు

**నేటి ఫోకస్ న్యూస్, కరీంనగర్-ఏప్రిల్2:**

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి ఓట్లేసిన రైతులను నట్టేట ముంచారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ విమర్శించారు. కరీంనగర్ లో ఆయన రైతు దీక్ష చేపట్టారు. వంద రోజుల్లో రైతు భరోసా కింద రైతులు, కౌలు రైతులకు ఎకరాకు రూ.15 వేలు ఇస్తానన్న హామీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రూ.2 లక్షల రుణమాఫీ ఎందుకు అమలు చేయలేదని, పంట నష్టపోయిన రైతులకు పరిహారంలో జాప్యమెందుకని నిలదీశారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ఎండగట్టడంతో రైతులకు భరోసా ఇచ్చేందుకే 'రైతు దీక్ష' చేపట్టినట్లు చెప్పారు. కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో రైతులతో కలిసి బండి సంజయ్ 'రైతు దీక్ష' కొనసాగించారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నమ్మి ఓటేసిన రైతులు మోసపోయారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని చేతులెత్తేసిందన్నారు.కోట్లాది రూపాయల ప్రకటనలతో 6 గ్యారంటీలను అమలు చేసినట్లుగా ప్రచారం చేస్తున్నారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.15 వేలు ఎందుకు ఇవ్వడం లేదు?. రూ.2 లక్షల రుణమాఫీ ఎందుకు అమలు చేయడం లేదు?. వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామన్న హామీ ఏమైందని బండి సంజయ్ ప్రశ్నించారు. వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనయ్ వెంటనే బోనస్ ప్రకటించాలన్నారు. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా వడ్లన్నీ ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, సమగ్ర పంటల బీమా పథకాన్ని ఎందుకు తీసుకురాలేదు?. అకాల వర్షాలతో పంట నష్టపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. చేతికందిన పంట నీళ్లపాలైందన్నారు. అకాల వర్షాలకు రాలిపోయిన మామిడి పిందెలను, రాలిన వడ్ల కంకులను మీడియాకు చూపిస్తూ. సాగునీరు లేక పంట ఎండిపోయి రైతులు నష్టపోతున్నా ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు రూ.10 వేల సాయం ప్రకటించిన ప్రభుత్వం ఇవ్వకుండా ఎందుకు జాప్యం చేస్తోందని, రైతులు కష్టాల్లో ఉన్నారని, రూ.10 వేల సాయం సరిపోదన్నారు. తక్షణమే ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం చెల్లించాల్సిందేనని,అట్లాగే రైతు భరోసా పేరుతో రైతులకు, కౌలు రైతులకు రూ.15 వేలు చెల్లించాల్సిందేనన్నారు. రైతు కూలీలకు సైతం ఏటా రూ.12 వేల ఇవ్వాల్సిందే. కేంద్రం ఫసల్ బీమా యోజన పథకం అమలు చేయరు? పంటల బీమాను అమలు చేయరు.. రైతులెలా బతకాలన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా తక్షణమే వడ్ల కొనుగోలు చేయాల్సిందేనని బండి సంజయ్ స్పష్టం చేశారు. వడ్ల కల్లాల వద్ద బస చేసి.. రైతులు పడుతున్న బాధలను తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, వడ్ల కొనుగోలు కేంద్రాలను కూడా పరిశీలిస్తామని పేర్కొన్నారు. రైతు సంఘాలు, ప్రజా సంఘాలు తన దీక్షకు సంఘీభావం తెలపాలని కోరారు. మహిళలు, వృద్ధులు, విద్యార్థులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం కూడా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, 2-3 రోజుల్లో ప్రణాళికను వెల్లడిస్తామని బండి సంజయ్ ప్రకటించారు.

# ఎన్నికల విధులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్
- ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం





**మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)ఏప్రిల్ 02:** బాధ్యతాయుతంగా, నిబద్ధతతో పిఓ,ఏపిఓ, ఓపిఓలు ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.మంగళవారం నాడు జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు చేయవలసిన విధులపై మాస్టర్ ట్రైనర్స్ చే నిర్వహించిన రెండవ రోజు శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొని వారికి పి.పి.టి. ద్వారా శిక్షణా తరగతుల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఓటింగ్ ప్రారంభం లో తీసుకోవలసిన జాగ్రత్తలు మాక్ పోలింగ్ నిర్వహించే విధానంలో జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే సంభందిత పోలింగ్ అధికారులు ఫామ్ 22 ను క్లుప్తంగా ఒకటికి 10 సార్లు చదివి తప్పులు లేకుండా సరిచూసుకోవాలని అన్నారు ట్రైనింగ్ పొందే అధికారులు సందేహం ఉన్నట్లయితే వారికి మరొకసారి అవగాహన కల్పిస్తామని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, మాస్టర్ ట్రైనర్లు రాము, ప్రిసైడింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పనితీరుపై నివేదిక సమర్పించాలి

- సెక్టార్ అధికారులకు, అన్ని పార్టీల రాజకీయ నాయకులతో వేరువేరు సుదీర్ఘ సమావేశం ఏర్పాటు
- ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ మాధవి

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి పోకస్న్యూస్)-చారకొండ వెంకటేష్, ఏప్రిల్ 2:** రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జిల్లాలోని అచ్చంపేట పట్టణంలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయం నందు మంగళవారం సెక్టార్ అధికారులు, అన్ని రాజకీయ పార్టీల ముఖ్య నాయకులతో సుదీర్ఘంగా సమీక్ష సమావేశం వేరువేరుగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ మాధవి పాల్గొని ఆర్డిఓ కార్యాలయం సుదీర్ఘంగా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన వారికి ఎన్నికల ఎలా నిర్వహించుకోవాలి అన్న అంశంపై కులం కుశంగా అవగాహన కల్పించాలని ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆర్డిఓ మాధవి తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి మాధవి మాట్లాడుతూ.. మొదటి విడత రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా నాగర్ కర్నూల్ పార్లమెంట్, చెందిన అచ్చంపేట అసెంబ్లీ సెగ్మెంట్ అన్ని పోలింగ్ స్టేషన్స్ యొక్క ఈవీఎం మిషన్స్ రాండమినేషన్ ప్రక్రియ జరుగుతుందన్నారు. అసెంబ్లీ నియోజకవర్గ, సెక్టార్లకు నిర్వహించిన సమావేశంలో సెక్టార్ల అందరికీ సంబంధించిన సెక్టార్ పరిధిలో ఉన్నటువంటి అన్ని పోలింగ్ స్టేషన్లో సందర్శించి అస్యూడ్ మినిమం ఫెసిలిటీస్ సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. తధానంతరం రాజకీయ పార్టీల నాయకుల ముఖ్యులతో సమావేశంలో ఎన్నికలు సజావుగా జరిగేలా అందరూ సహకరించాలని నాయకులను ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో స్థానిక తహసిల్దార్ మురళీమోహన్, డీ.ఏ.వో తబితా, వివిధ సెక్టార్ పరిధిలోని సంబంధించిన సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



**మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)ఏప్రిల్ 02:** జిల్లాలో ఈనెల 25 -04-2024 రోజునుండి 02-05-2024 థియరీ పరీక్షలు నిర్వహించబడునని అలాగే 03- 05-2024 నుండి 10-05-2024 తారీకు వరకు జరిగే ప్రాక్టికల్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించా లని జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎం.డేవిడ్ మంగళవారం జరిగిన లైన్ డిపార్ట్మెంట్ అధికారుల సమావేశంలో పాల్గొ ని మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణంలో ఓపెన్ ఎస్ఎస్సి పరీక్షల సెంటర్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జడ్పీహెచ్ఎస్ జమాండ్లపల్లి,తొర్రూర్ పట్టణంలో జెడ్పిహె చ్ఎస్ తొర్రూర్ ఓపెన్ ఎస్ఎస్సి పరీక్షలు నిర్వహించబ డును అలాగే ఇంటర్మీడియట్ కు సంబంధించి మహ బూబాబాద్ పట్టణంలో టిఎస్ఎంఎస్ అనంతారము నందు, జెడ్పిహెచ్ఎస్ ఉన్నత బాలికల పాఠశాల మహ బూబాబాద్, తొర్రూర్ పట్టణంలో గవర్నమెంట్ జూని యర్ కాలేజ్ తొర్రూర్ నందు పరీక్షలు నిర్వహించబడును ప్రాక్టికల్ పరీక్షలు టిఎస్ఎంఎస్ అనంతారమందు నిర్వ హించబడునన్నారు. ఈ పరీక్షా కేంద్రాలలో కరెంటు, మంచినీటి సౌకర్యం కల్పించబడతాయని ,సెంటర్ల నందు 144 సెక్షన్ విధించబడును విద్యార్థులకు అందుబాటులో ఆర్ టిసి బస్సులను నడపవలెనని పరీక్షా సమయాల్లో కరెంటు నిరంతరాయంగా సప్లై చేయాలని పరీక్షా సెంటర్లోకి సిఎస్, డివోలతో సహా ఎవ్వరికీ సెల్ ఫోన్ ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెస్ అనుమతించబడవని సెంటర్లలో హెల్త్ డిపార్ట్మెంట్ వాళ్లు అందుబాటులో ఉంటారని అన్నారు.. విద్యార్థులు ప్రతి పరీక్షకు గంట ముందు సెంటర్లకు చేరు కోవాలని ఎట్టి పరిస్థితుల్లో నిబంధనలను పాటించాలన్నారు. ఈ కన్వర్జెన్సీ కార్యక్రమంలో ఆర్డీవో అలివేలు జిల్లా విద్యాశాఖ అధికారి పి రామారావు డిపార్ట్మెంట్ అధికారులు ఓపెన్ టెన్త్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ మురారి శంకర్రావు ఏసీజీ మందుల శ్రీరాములు తేజోన్నత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కె.సి.ఆర్ కళాభారతిని మినీ కళాభారతిగా నామకరణం చేయాలి

– కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి



**మిర్యాలగూడ, (నేటి ఫోకస్న్యూస్)-ఏప్రిల్ 02:** కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు వార్డు ఇన్చార్జిలు అందరూ ఆర్డీవో కార్యాలయానికి విచ్చేసి స్థానిక ఆర్డిఓ కి కె.సి.ఆర్ కళాభారతి పేరు మార్పు గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మినీ రవీంద్ర భారతి గా పిలవబడుతున్నటువంటి కళాక్షేత్రానికి ఎలాంటి తీర్మానాలు లేకుండా ఏ అధికారి యొక్క ఉత్తర్వులు కూడా లేకుండా కాంట్రాక్టర్ అత్యుత్సాహంతో తనకు నచ్చిన రీతిలో కె.సి.ఆర్ కళాభారతి పేరును బోర్డుగా రాయించడం జరిగింది. ఈ కళాక్షేత్రానికి సంబంధించినటువంటి గవర్నమెంట్ లావాదేవీలన్నీ కూడా మినీ రవీంద్ర భారతి పేరు మీదనే జరిగినట్లు సమాచారం. కాబట్టి ఈ కళాభారత్ కి గతంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అప్పటి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మాత్యులు దివంగత నేత జయపాల్ రెడ్డి ఈ కళాక్షేత్రాన్ని శాంక్షన్ చేయించి ఈ భవన నిర్మాణానికి రెండు కోట్ల రూపాయల నిధులను కూడా సమకూర్చడం జరిగిందని పనులు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జరిగినవని కాబట్టి దీనిని మినీ రవీంద్ర భారతి గానే పిలవాలని తమరికి విన్నవించుకుంటూ ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్నందువలన ఎలాంటి రాజకీయ నాయకుల పేర్ల మీద కళాక్షేత్రాలు ఉండకూడదు కాబట్టి వెంటనే ఆ బోర్డును తొలగించి సదరు కాంట్రాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోగలరని కోరారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఇన్చార్జిలు అందరు కూడా కష్టపడి నల్లగొండ పార్లమెంట్ సభ్యునిగా కుందూరు రఘువీర్ రెడ్డి ని మిర్యాలగూడ నియోజకవర్గం నుండి లక్ష మెజార్టీ ఇవ్వాలని కోరడం జరిగినది. గత రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించి ప్రస్తుతం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆరు గ్యారంటీలు అమలతో పాటు, విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలతో పాటు, నిరుపేదలకు అందుబాటులో నాయకులను ఉంచుతూ ప్రజా పాలన సాగిస్తున్న విషయాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే కాలంలో ప్రభుత్వ ఫలాలను ప్రజలకు అందేలా రఘువీర్ రెడ్డి ని గెలిపించుకోవాలని తద్వారా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మెజారిటీ స్థానాలు గెలుచుకొని మున్సిపాలిటీ నీ కైవసం చేసుకోవాలని నాయకులకు కార్యకర్తలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడ బోయిన అర్జున్, కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, జావీద్, చల్ల నాగమ్మవెంకన్న, గుంజా చంద్రకళశ్రీనివాస్, కోడిరెక్క ఇంద్ర కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజార్, మాజీ కౌన్సిలర్లు ఆలగడప గిరిధర్, పాతూరి ప్రసాద్, యాదగిరి, బల్లురు శ్రీనివాస్, వార్డ్ ఇన్చార్జిలు సలీం, ఆరిఫ్, నాగిరెడ్డి, గోవర్ధన చారి, వెంకటకృష్ణ, అబ్దుల్లా, విష్ణు, చక్రి, మంగ్య నాయక్, బెజ్జం నాగరాజు, పర్వేజ్ ఖాన్, ఇమ్రాన్, అనిల్, గోదాల జానకి రామ్ రెడ్డి, బంటు వీటి, కాశయ్య, హలీం, సంతోష్, రమేష్ నాయక్, సికిందర్, అవుట శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మరియు బి.ఎల్.ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.



## నవోదయలో సీట్ సాధించిన గిరిజన విద్యార్థి కేతన్



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్ బోనకల్లు ఏప్రిల్ 02:** జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఇటీవల ప్రకటించిన ఆరో తరగతి పరీక్ష ఫలితాలలో మండల పరిధిలోని రావినూతల గ్రామ తూర్పు తండాకు చెందిన భూక్య గోవిందు ,మంగమ్మ దంపతుల కు మారుడు భూక్య కేతన్ రావినూతల గ్రామంలోని శ్రీ వాణి విద్యాలయంలో ఐదో తరగతి చదువుతున్నాడు. ఆరవ తరగతిలో ప్రవేశం కొరకు కూసుమంచిలోని చరణ్ కోచింగ్ సెంటర్ నందు నవోదయ కోచింగ్ తీసుకున్నాడు. ఇటీవల నవోదయ ఎంట్రన్స్ పరీక్షలు రాయగా ప్రకటించిన ఫలితాలలో సత్తా చాటి పాలేరు నవోదయ కళాశాలలో సీటు సంపాదించి గిరిజన బిడ్డలకు ఆదర్శంగా నిలిచాడు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరపనేని మల్లికార్జునరావు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున రావు మాట్లాడుతూ భూక్య కేతన్ ను ఆదర్శంగా తీసుకొని పాఠశాల లోని పిల్లలందరూ ఈ విధంగా సత్తా చాటి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకున్నారు. నవోదయలో సీటు సాధించిన గిరిజన బిడ్డ భూక్య కేతన్ కు తండా గిరిజన పెద్దలు, నాయకులు అభినందనలు తెలిపారు. గిరిజన పెద్దలు మాట్లాడుతూ కేతన్ ను ఆదర్శంగా తీసుకొని పిల్లలందరూ చదువుల్లో రాణించి తల్లిదండ్రులకు, గిరిజన వాసులకు, పాఠశాల సిబ్బందికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని కోరారు.

## నిరుద్యోగులకు, రైతులకు రుణాలందించడంలో చేయూత

**అచ్చంపేట నియోజకవర్గం, (నేటి ఫోకస్న్యూస్ ప్రతినిధి)-ఆర్.భారత్ ఏప్రిల్ 02:** ఉపాధి లేని నిరుద్యోగులకు, ఆసరా ఉపాధి కల్పించేందుకు రుణాలు ఇస్తూ నిరుద్యోగులకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. రైతులకు కొత్త వ్యవసాయ రుణాలు ఇస్తూ చేయూత అందిస్తున్నారు. ఎస్బిఐ మేనేజర్ మృతుల్ మోహన్ స్థానిక లింగాల గ్రామంలోని ఎస్బిఐ శాఖలో మేనేజర్ గా పని చేస్తున్న మోహన్ సామాజిక స్పృహతో నిరుద్యోగులకు, వ్యాపారస్తులకు రైతులకు రుణాలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. లింగాల మండల మండల వ్యాప్తంగా పి ఎమ్ ఎఫ్ ఎమ్ ఈ ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రతి 15 యూనిట్లు ఇచ్చే ఉపాధి కల్పనలో రుణాలు మంజూరు చేసి వారికి ఆర్థికంగా నిలుస్తున్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాల కల్పన లోను ముందున్నారు. ఇప్పటివరకు రెండు కోట్ల వరకు మహిళలకు రుణాల మంజూరు చేసి వారికి ఉపాధి కల్పిస్తున్నారు పొదుపు మహిళలపై అవగాహన కల్పిస్తూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడుతున్నారు. చిన్న సన్నకారు, రైతులకు కొత్త రుణాలను మంజూరు చేసి వారికి పంట రుణాల కష్టాలను తీర్చారు. ప్రతిరోజు300 నుంచి 350 మంది ఖాతాదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బ్యాంక్ అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్ శివ, క్లర్క్ దుర్గాప్రసాద్, అమర్నాథ్ రెడ్డి, నవీన్లు ప్రత్యేక చొరవ తీసుకొని ఖాతాదారులకు సేవలు అందిస్తున్నారు.



## అయోధ్య రామమందిర నిర్మాణం ఓ.. చారిత్రకఘట్టం

ప్రముఖ ఆగమన శాస్త్ర నిపుణులచే నిర్మించబడి, శ్రీశోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత ఋతువు పుష్యమాసం శుక్లపక్షం ద్వాదశి తిథి రోజున జీర్ణోద్ధరణ మందిరంలో రామ్‌లల్లా (రాముని శిశురూపం) విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపనోత్సవం శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 7000 పైగా ఆహ్వానిత అతిథి బృందసభ్యులతో ఈ బృహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించబడటం ఓ చారిత్రకఘట్టం. నేడు అయోధ్య ఆధ్యాత్మిక రాజధానిగా ముస్తాబై%శీ%ది.1528వ సంవత్సరం నుండి సుమారు 77 ఉద్యమాలు జరుగగా, అలాగే సుమారు నాలుగు లక్షల యాభైవేల మంది బలిదానాలు,వీరోచిత పోరాటాలు, కరసేవకుల ప్రాణత్యాగాలు, ఏళ్లకు ఏళ్ల తరబడి నిరీక్షణ ఫలితంగా దివ్య భవ్య బాలరాముని మందిరం ఆవిష్కృతమైంది. మన దేశ ఖ్యాతిని ఇనుమడించిదనడానికి ప్రతిరూపంగా 40కి పైగా దేశాల ప్రతినిధులు హాజరయ్యారు.

ఈ మందిర నిర్మాణంలో శ్రీరామనిధి సమర్పణలో పూరి గుడిసె నుండి అత్యంత సంపన్నుల వరకు తమ దాతృత్వాన్ని ప్రకటించారు. మందిరం మన్నికకోసం రాతి కట్టడాలతో నిర్మించారు. నాగరిశైలిలో అనేక శిల్పాలు చెక్కించారు. ధర్మాచార్యుల నేతృత్వంలో మిథిలానగరం మరియు జానకీపురం నుండి ఎన్నో కానుకలు కూడా వచ్చాయి. ధనకనకాది వస్తువులు,పాదుకలు, నైవేద్యాలు,బాహుబలి అగరబత్తీలు బంగారురేకుతో చేసిన తలుపులు తదితర విశేషాణాలెన్నో ఈ మందిర%శీ%లో మనకు సాక్షాత్కరిస్తాయి. ఇవి భారతీయుల శిల్పకళా నైపుణ్యతకు అద్దం పడుతున్నాయి. దేశంలోని సుమారు 6,54 వేల గ్రామాలకు సుమారు 17 లక్షల 50 వేల కుటుంబాలకు శ్రీరాముని అక్షంతలు అందాయి. మందిర నిర్మాణం తొలి దశలో సుదీర్ఘ న్యాయ పోరాటంలో సీనియర్ న్యాయవాది కేశవ్ పరాశరన్ సేవలు కొనియాడదగినవి. తుది తీర్పులో ప్రముఖ జ్ఞాననేత్రుడు, విశ్వగురువు, రామభద్రాచార్య (పండిత గిరిధరమిశ్రా) సాక్ష్యంతో సుప్రీంకోర్టు తుదితీర్పు వెలువడింది.

ఆపదలను తొలగించే, సర్వసంపదలను ప్రసాదించే, ఆ రామభద్రుడిని రావణాసురుని బారి నుండి రక్షణ కోరుతూ ముక్కోటి దేవతల ప్రార్థనను ఆలకించిన విష్ణుమూర్తి చివరగా దశరథుడు నిర్వహించిన పుత్రకామేష్ఠియాగం ఫలితంగా వాల్మీకి రామాయణంలో పేర్కొన్నట్లుగా,అయోధ్యనగరంలో శ్రీరామచంద్రుడు జన్మించినాడు. రాముడు గుణవంతునిగా, వీరవంతునిగా,ధర్మాత్మునిగా మర్యాద పురుషోత్తమునిగా, సోదరునిగా,ఏకపత్నీవ్రతునిగా ,గొప్పరాజుగా,విష్ణువు యొక్క ఏడవ అవతారంగా, శ్రీరామునిగా మానవావతారం ఎత్తి మనుషులకు మానవ ధర్మాన్ని ఎత్తి చూపాడు. రావణాసురునికి శ్రీరాముడు మనిషిగా కనిపిస్తే,మహర్షులకు శ్రీరాముడు భగవంతుడిగా దర్శనమిస్తాడు. ప్రస్తుతం అయోధ్య నగరంలోని శ్రీరాముని సాన్నిధ్యంలో శ్రీరామనవమి రోజున ఆయన విగ్రహంపై సూర్యకిరణాలు ఓ సూర్యతిలకంగా పడటం మరో విశేషం. పురందరదాసు, రామదాసు, కబీర్ దాసు,అన్నమయ్య, త్యాగరాజస్వామి వారి కీర్తనల్లో రామభక్తి తొణికిసలాడుతుంది. మహా కఠిన ఉపవాస దీక్షాధారులైన మన భారత ప్రధాని నరేంద్ర మోడీ అమృత హస్తాలతో, తొలిహారతితో ఈ మహత్తర సువర్ణ మందిరం ఈ జనవరి 22న భరతజాతికి అంకితం చేయబడింది. ఆధునిక రవాణా వసతులెన్నో ఉన్న మన హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరాముడు జన్మించిన అయోధ్యానగరాన్ని మనం కుటుంబ సమేతంగా దర్శించి తరించుదాం.మన తరమే కాకుండా ముమ్ముందుతరాలకు కూడా ఆ భాగ్యాన్ని పంచుదాం.



– పరాంకుశం రఘు నారాయణ
తొర్రూరు, మహబూబాబాద్.
చరవాణి సంఖ్య: 9949749987

## తెలుగు రాష్ట్రాల్లో భయపెడుతున్న ఎండలు

- రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- పలు ప్రాంతాలకు ఎల్లో అలెర్ట్ జారీ

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్2:** వారంరోజులుగా ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతూనే ఉన్నాయి. ఇప్పటికే అనేక చోట్ల గరిష్ట ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు దాటిపోగా, వాతావరణశాఖ హెచ్చరికలు మరింత భయపెడు తున్నాయి. ఏపీ, తెలంగాణలో సూర్యుడి విశ్వరూపంతో .. పలు ప్రాంతాలకు ఎల్లో అలెర్ట్ జారీ.. ఇళ్ల నుంచి బయటికి రావొద్దని హెచ్చరికలు జారీ చేశారు. ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని ఐఎండీ అంచనా వేసింది. మరి ఏప్రిల్ మొదటి రోజునే ఇలా ఉంటే ముమ్ముందు పరిస్థితి ఎలాగుంటుందన్న ఆందోళన కలుగుతోంది. ఇదే ఇప్పుడు తీవ్ర భయాందోళనలు రేపుతోంది. ఎందుకంటే ఏప్రిల్, మే రెండు నెలలు తీవ్రంగా ఉండనున్నాయి. తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ డేంజర్ వార్నింగ్ ఇచ్చింది. రోజు రోజుకీ తెలుగు రాష్ట్రాల్లో భానుడు భగభగ మండిపోతున్నాడు. ఉదయం ఏడు గంటలకే చెంప చెళ్లుమనిపిస్తూ 8 గంటలకల్లా చుక్కలు చూపిస్తున్నాడు. సెగలు కక్కుతోన్న సూరీడు, పది గంటలకు నడినెత్తిన మంట పెట్టినట్టు పొగలు సెగలు రేపుతున్నాడు. వారం రోజులుగా ఏపీ, తెలంగాణలో ఎక్కడచూసినా ఇదే పరిస్థితి. పలు ప్రాంతాల్లో ఉదయం 11గంటలకే రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయంటే సూర్యుడి విశ్వరూపం ఏ రేంజ్‌లో ఉందో అర్థంచేసుకోవచ్చు. ఒకవైపు ఎండలు దంచి కొడుతుంటే, ఇంకోవైపు వడగాలులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. పైగా రాబోయే మూడు రోజుల్లో ఎండలు మరింత తీవ్రంగా ఉంటాయంటూ వాతావరణశాఖ హెచ్చరించింది. అప్రమత్తంగా ఉండాలంటూ తెలంగాణలో 16 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో 37 మండలాలకు వార్నింగ్ ఇచ్చింది. అత్యవసరమైతే తప్ప, మధ్యాహ్నం ఇళ్ల నుంచి బయటికి రావొద్దని ఐఎండీ చెబుతోంది. ఉష్ణోగ్రతలకు తోడు, వడగాల్పులు కూడా ఊహించని స్థాయిలో ఉంటుందని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది ఇప్పుడున్న ఉష్ణోగ్రతలు శాంపిల్స్ మాత్రమేనని, ముందుముందు ఇంకా పెరుగుతాయంటోంది. ఏప్రిల్ సెకండ్ వీక్ తర్వాత నిప్పుల కుంపటేనని హెచ్చరిస్తోంది. రాత్రుళ్లు సైతం గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హెచ్చరిస్తోంది వాతావరణశాఖ. అందుకే అత్యవసరమైతే తప్ప, మధ్యాహ్నం ఇళ్ల నుంచి బయటికి రావొద్దని చెబుతోంది. తెలుగు రాష్ట్రాల్లో భానుడు ఉగ్రరూపం దాలుస్తున్నాడు. సాధారణం కంటే 3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వేసవి ప్రారంభంలోనే ఇలా ఉంటే ఇక రానున్న రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. రాత్రిపూట కూడా ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు.






# కొత్త లుక్‌లో మహేశ్ బాబు

## రాజమౌళి సినిమా కోసమేనా అంటున్న ఫ్యాన్స్..

సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే సెలబ్రిటీల్లో స్టార్ హీరో మహేశ్‌బాబు ఒకరు. తాజాగా ఆయన షేర్ చేసిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఇటీవలే 'గుంటూరు కారం'తో ప్రేక్ష కుల ముందుకు వచ్చిన ఆయన ప్రస్తుతం తదుపరి సినిమా షూట్ కోసం సన్నద్ధమవు తున్నారు. ఈ నేపథ్యంలోనే స్టైలిష్ లుక్‌లో ఉన్న ఫొటోలను అభిమానులతో పంచుకు న్నారు. వాటిని చూసిన ఫ్యాన్స్ రాజమౌళి సినిమా కోసమేనా ఈ లుక్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు. దీంతో ఎస్ఎస్ఎంబి 29 హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్‌లోకి వచ్చింది. మరోవైపు మహేశ్-రాజమౌళి ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరో వార్త కూడా షేర్ అవుతోంది. దీనికి రాజమౌళి తండ్రి విజయేంద్రప్రసాద్ కథను అంది స్తోన్న విషయం తెలిసిందే. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. 'నాకు, రాజమౌళికి దక్షిణాఫ్రికా రచయిత విల్బర్ స్మిత్ నవలలు చాలా ఇష్టం. ఆయన రాసిన చాలా పుస్తకాలు చదివాం. వాటి ఆధారంగా ఈ సినిమా స్క్రిప్ట్‌లో కొన్ని సన్నివేశాలు రాశాం' అని అన్నారు. దీంతో మహేశ్ ఫ్యాన్స్ ఖుష్ అవుతున్నారు. యాక్ష న్ మూవీ కావడంతో ఈ సినిమాకు ఎక్కు వ రోజులు ప్రీ-ప్రొడక్షన్ వర్క్ చేస్తోన్నారు. సినిమా కథకు తగినవిధంగా పాత్రలు, వాటి స్కెచ్‌లను రూపొందిస్తున్నట్లు తెలు స్తోంది. ఇందులో భాగంగానే కథా నేపథ్యా నికి సంబంధించిన సెట్స్ డిజైన్ పైనా కసరత్తు చేస్తున్నట్లు టాక్. ఇక ఈ సినిమాలో మహేశ్ ఎనిమిది లుక్స్‌లో కనిపించనున్నట్లు తెలుస్తోంది. వాటికి సంబంధించి స్కెచ్‌లు పూర్తయ్యాయని సమాచారం. ఈ భారీ ప్రాజెక్ట్‌కు 'మహారాజ్' అనే టైటిల్‌ను అనుకుంటున్నారని కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. గుంటూరు కారం' చిత్రంతో అలరించిన సూపర్‌స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం రాజమౌళితో 29 సినిమా చేయడానికి సన్నద్ధమవుతున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవే గంగా జరుగుతున్నాయి. అలాగే మహేష్ పై ఫొటో షూట్ కూడా జరిగింది. త్వరలో షూటింగ్ మొదలవుతుందని ఇటీవల ఓ వేదికపై వెల్లడించారు. చిత్రీకరణ కోసం గైటింగ్‌గా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. తాజాగా మహేష్ లేటెస్ట్ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.. ట్రెండీ లుక్‌లో మహేష్ ఆకట్టుకుంటు న్నారు. రాజమౌళి సినిమా కోసం మహేష్ వర్కౌట్స్ చేస్తున్నారు. అలాగే రాజమౌళి స్క్రిప్ట్ ÷నైల్ చేయడంతోపాటు ప్రీ ప్రొడక్షన్ వర్క్ చేస్తున్నారు.



# గీతాగోవిందంలా బ్లాక్‌బస్టర్ అవ్వాలి









విజయ్ దేవరకొండ నటిస్తున్న ఫ్యామిలీ స్టార్ సినిమా మరోనాలుగు రోజుల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవు తోంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ ను హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ , నిర్మాత దిల్ రాజు, హీరోయిన్ మృణాల్ ఠాకూర్ పాల్గొన్నారు. 'ఫ్యామిలీ స్టార్' సినిమా హైలైట్స్ ఈ కార్యక్రమంలో వివరిం చారు. ఈ సందర్భంగా నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ.. ఫ్యామిలీ స్టార్ సినిమా విషయంలో ప్రతి అంశం పాజిటివ్‌గా కనిపిస్తోంది. పాటలు, ట్రైలర్ మీరు చూశారు మీ అందరికీ నచ్చింది. అందుకే మీలోనూ ఆ హ్యాపీనెస్ కనిపిస్తోంది. పరశురామ్ ఈ కథ చెప్పగానే అందులోని పాయింట్ నన్ను ఎగ్జైట్ చేసింది. స్టోరీని డెవలప్ చేశాక మేమంతా ఇంప్రెస్ అయ్యాం. విజయ్, పరశురామ్ కలిసి గీత గోవిందం లాంటి బ్లాక్ బస్టర్ చేశారు. ఈ సినిమా కూడా వాళ్ల కాంబినేషన్ లో సక్సెస్ అవుతుందనే నమ్మకం ఏర్పడింది. ఫ్యామిలీ స్టార్ కు విజయ్ క్యారెక్టరైజేషన్ వెన్నెముక లాంటిది. విజయ్ నవ్విస్తాడు, ఏడిపిస్తాడు, ట్ చేస్తాడు, ఫ్యామిలీ కోసం ఆలోచిస్తాడు, అమ్మాయిని ప్రేమిస్తాడు, ఆమెను ద్వేషిస్తాడు, రొమాన్స్ చేస్తాడు..ఇలా అన్ని షేడ్స్ హీరో క్యారెక్టర్ లో ఉన్నాయి. విజయ్ ఈ సినిమాలో 360 డిగ్రీస్ క్యారెక్టర్ చేశాడని చెప్పవచ్చు. ఇది కేవలం ఫ్యామిలీ స్టోరీ మాత్రమే కాదు లవ్ స్టోరీ కూడా ఉంటుంది. 30 పర్సెంట్ ఫ్యామిలీ స్టోరీ, 70 పర్సెంట్ లవ్ స్టోరీ ఉంటుంది. మృణాల్ లక్కీ హీరోయిన్. సీతారామం, హాయ్ నాన్న సక్సెస్ తర్వాత ఫ్యామిలీ స్టార్ తో ఆమె హ్యాట్రిక్ అందుకోబోతోంది. దర్శకుడు పరశురామ్ ఈ సినిమా కోసం ఎంతో కష్టపడుతున్నాడు. ఇప్పుడు కూడా డబ్బింగ్, మిక్సింగ్ వర్క్స్ చేయిస్తున్నాడు. మా సంస్థలో విజయ్‌తో తను చేస్తున్న సినిమాను సక్సెస్ చేయాలనే తపన పరశురామ్ లో ఉంది. ఈ సినిమాకు పనిచేసిన టెక్నికల్ టీమ్ కూడా ఎంతో ఇన్వాల్వ్ అయ్యింది. సినిమా టోగ్రాఫర్ కేయూ మోహనన్, ఎడిటర్ మార్తాండ్ వెంక టేష్, ఆర్ట్ ఏఎస్ ప్రకాష్, మ్యూజిక్ డైరెక్టర్ గోపీసుంద ర్.. ఇలా వీళ్లంతా తమ బెస్ట్ ఇచ్చారు. మా సంస్థలో ఎన్నో ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్ వచ్చాయి. ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్ విషయంలో నా గురి తప్పలే దు. ఒక్క శ్రీనివాస కల్యాణం సినిమా మాత్ర మే అనుకున్నంత ఫలితం రాలేదు. మన ఇండియన్ కల్చర్ లోనే ఫ్యామిలీ అంటే మన కొక విడదీయని అనుబంధం ఉంటుంది. అ లాంటి కుటుంబానికి తను అండగా నిలబడి అభివృద్ధిలోకి తీసుకొచ్చేవారు ఎందరో ఉంటారు. అలాంటి వారంతా ఫ్యామిలీస్టార్స్ అని చెప్పడమే ఈ సినిమా ఉద్దే శం. అమెరికా లాగ మనం పదహారేళ్లకు పిల్లల్ని వారి దారిన వారిని వదిలేయం. రెండు మూడు తరాలు కలిసి ఉంటాయి. ఆ ఫ్యామిలీ వ్యాల్యూస్ ఈ సినిమాలో కనిపిస్తా యి. ఏప్రిల్ 5 నాకు ఎంతో స్పెషల్. ఆ రోజుతో దిల్ సిని మా రిలీజ్ తో నేను రాజు నుంచి దిల్ రాజు అయ్యాను. అప్పటి నుంచి మొన్నటి బలగం సినిమా వరకు మీరూ, ప్రేక్షకులూ ఎంతో సపోర్ట్ చేశారు. ఆ సపోర్ట్ ఇకపైనా కొనసాగాలి. మీడియా మిత్రులు వారి కుటుంబ సభ్యుల తో ఒక గెట్ టు గెదర్ ఏర్పాటు చేస్తున్నాం. అలాగే మీడి యా మిత్రుల ఫ్యామిలీస్ కోసం ఫ్యామిలీ స్టార్ స్పెషల్ షో అరేంజ్ చేస్తున్నాం. సినిమా ప్రమోషన్ లో భాగంగా ఎనర్జిటిక్‌గా పాటలు పాడుతున్నా, డ్యాన్సులు చేస్తున్నా. అంతే గానీ స్క్రీన్ మీద నటించే ఆలోచన లేదు. విజయ్ హీరో గా మా సంస్థలో ఓ భారీ పాన్ ఇండియా మూవీ ఉంటుం ది. దానికి స్క్రిప్ట్ రెడీ అయ్యింది. ప్రీ ప్రొడక్షన్ వర్క్‌కు టైమ్ పట్టేలా ఉంది. అదంతా పూర్తయ్యాక ఆ మూవీ తప్పకుండా సెట్స్ మీదకు తీసుకెళ్తాం. విజయ్ ప్రొడ్యూ సర్స్ గురించి ఆలోచించే హీరో. అందుకే అతనితో మరో రెండు సినిమాలు చేయబోతున్నా. అన్నారు. హీరోయిన్ మృణాల్ ఠాకూర్ మాట్లాడుతూ – సీతారామం సినిమాకు వర్క్ చేస్తున్నప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమలో నాకు ఇంత గొప్ప కెరీర్ ఉంటుందని అనుకోలేదు. సీతారామం తర్వాత హాయ్ నాన్న వంటి మంచి స్క్రిప్ట్ దొరికింది. ఈ రెండు సినిమాల తర్వాత నేను చేసే సినిమాల స్పెషల్‌గా ఉండా లనుకున్నా. అలాంటి స్పెషల్ స్క్రిప్ట్ ను పరశురామ్ గారు నెరేట్ చేశారు. గోవర్థన్, ఇందూ, బామ్మ ఇతర క్యారెక్టర్స్ మధ్య బ్యూటిఫుల్ గా స్టోరీ ఉంటుంది. హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. మనకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడి నేనున్నా అని ధైర్యం చెప్పే పర్సన్ ఫ్యామిలీలో ఒకరు ఉంటారు. ఆ ఒక్కరే ఫ్యామిలీ స్టార్. మా కుటుంబంలో మా నాన్న ఫ్యామిలీ స్టార్. డైరెక్టర్ పరశురామ్ ఈ కథ చెప్పినప్పుడు ఆయన లైఫ్‌లోని అను భవాలను ఊహించుకుంటూ చెప్పాడు. కథ వింటు న్నప్పుడు మాత్రం నాకు మా నాన్న గుర్తొచ్చాడు. ఫ్యామిలీ కోసం ఆయన పడిన తపన గుర్తుకువచ్చింది. అందుకే ఈ సినిమాలో హీరో క్యారెక్టర్ కు గోవర్థన్ అనే పేరు పెట్టమ ని చెప్పాను. ఎందుకంటే ఆ పేరు పెట్టుకున్న తర్వాత ఎమోషన్స్ పలికించడం సులువు అవుతుంది. ఆయన ఎలా ఫ్యామిలీ కోసం పనిచేసేవారో గుర్తుకువస్తుంటుంది. ఏప్రిల్ 5న ఫ్యామిలీ స్టార్ రిలీజ్ అవుతోంది. ఏప్రిల్ 8న నాన్న బర్త్ డే. ఈ విషయంలో ఆయన గర్వపడతారని ఆశిస్తున్నా..